ప్రజాశక్తి
సోమవారం 16 జూన్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రీసైక్లింగ్ పనుల్లో వేగం పెంచాలి : నారాయణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

అల్లీపురం డంపింగ్ యార్డ్ లో లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ వద్ద పనులను మంత్రి నారాయణ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రీసైక్లింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. గత వైసిపి ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయింది.. 50 శాతం చెత్తను రీసైక్లింగ్ చేశామని మంత్రి తెలిపారు. అక్టోబర్ 2 నాటికి ఎపిని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. నగర అధ్యక్షులు మామిడాల మధు..జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ,పాకాల పెంచల య్య, బాబురావు, నాగేశ్వరరావు ఉన్నారు.నగరంలో పలు పార్కులను మంత్రి పున: ప్రారంభించారు.

పేద విద్యార్థులకు చదువుల పండుగ..!

పేద విద్యార్థులకు చదువుల పండుగ ప్రారంభమైంది.ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో వేలకు వేలు ఫీజులు కట్టలేక, అప్పులు చేసి, పిల్లలను చదివించుకుంటున్న తల్లిదండ్రులు ఇప్పుడు విఆర్ ఎయిడెడ్ పాఠశాల వైపు పరుగులు పెడుతున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన విఆర్ పాఠశాల ఇటీవల కాలంలో శిథిలావస్థకు చేరుకుని గతంలో మూత పడింది. మంత్రి పి. నారాయణ తన నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా విఆర్ పాఠశాలను ఆధునిక హంగులతో తీర్చిదిద్దారు. నగరంలో ఏ కార్పొరేట్ పాఠశాల విఆర్ పాఠశాలకు పోటీగా కనిపించదు లేదు. సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేశారు. నెల్లూరులో పార్కులు, స్కూళ్లతోపాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు, రాష్ట్రానికి అనేక కొత్త పరిశ్రమలు వస్తుండడంతో సిఎస్ఆర్ ఫండ్స్ పెద్ద ఎత్తున వస్తున్నాయి. వీటిని మంత్రి నారాయణ తన నియోజకవర్గ అభివృద్ధికి ఉపయోగించుకుంటున్నారు. ఆదివారం విఆర్ స్కూల్‌కు అడ్మిషన్లు ప్రారంభించారు. మా పిల్లలకు సీటు కావాలంటూ తల్లిదండ్రులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలను ఇలా మార్పు చేస్తే ఎంత బాగుండునో అంటూ తల్లిదండ్రులు, విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు.

- -ఆధునాతన వసతులతో విఆర్ పాఠశాల ప్రారంభం
- -సీటు కోసం నేతల చుట్టూ ప్రదర్శనలు
- -సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి
- -తొలి ఏడాది వెయ్యి మందికి అడ్మిషన్లు
- -కార్పొరేట్ స్కూల్ వదిలి..విఆర్‌కు పరుగులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రముఖ విద్యావేత్త, మంత్రి పి. నారాయణ తన నియోజకవర్గ పరిధిలోని విఆర్ స్కూల్‌ను, తాను చదువుకున్న ప్రాంతాన్ని ఆధునీకరించారు. నెల్లూరు నగరంలో ఏ కార్పొరేట్ స్కూల్‌కు అవకాశం లేని విధంగా కోట్ల రూపాయాలు ఖర్చు చేసి ఆధునిక హంగులతో విఆర్ స్కూల్‌ను సిద్ధం చేశారు. గత కొంత కాలంలో నారాయణ, ఆయన కుటుంబ సభ్యులు తమ సొంత పాఠశాలలా విఆర్ స్కూల్లోని పనులకు పర్యవేక్షించారు. సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసినప్పటికి తన నియోజకవర్గంలో మంచి స్కూల్‌ను పేద విద్యార్థులకు అందించాలనే ఆలోచనను నగరవాసులు అభినందిస్తున్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు వి ఆర్ హైస్కూల్ లో పండుగ వాతావరణం కనిపించింది. తమ పిల్లలు ఇక్కడ చదువుకుంటున్నారా అంటూ తల్లిదండ్రుల ఆనందపడిపోయారు. మంత్రి పి. నారాయణ పుట్టినరోజు సందర్భముగా విఆర్ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించారు. నారాయణ మంచి సంకల్పంతో నిరుపేద విద్యార్థులకు అధునాతన సాంకేతికతతో డిజిటల్ విద్యను అందించేలా రూపుదిద్దిన విఆర్ హైస్కూల్లో అడ్మిషన్ల ప్రారంభం చేశారు. దీంతో అడ్మిషన్లు పొందిన... అడ్మిషన్ల కోసం వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులతో వి ఆర్ హైస్కూల్ కిటకిట లాడింది. తమ బిడ్డల కోసం అత్యాధునిక సౌకర్యాలతో మంత్రి నారాయణ అద్భుతంగా నిర్మించిన వి ఆర్ పాఠశాలను చూసి ఇది కలా... నిజమా అని తల్లిదండ్రులు అవాక్కయ్యారు.కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవి వి ఆర్ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మాట్లాడారు. మంత్రి నారాయణ గారికి జీవితాంతం రుణపడి ఉంటామని... తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్న నారాయణ గారు పది కాలాల పాటు చల్లగా ఉండాలని భావోద్వేగంతో మంత్రి నారాయణ దంపతులకు వారు దీవెనలు అందించారు. తొలుత ప్లే క్లాస్ నుంచి 9 వ తరగతి వరకు ఈ ఏడాది అడ్మిషన్లు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ఇంటర్ వరకు పొడిగించనున్నారు. ఇప్పటికే వేలకు వేలు ప్రవేటు, కార్పొరేట్ స్కూల్లో ఫీజులు చల్లిస్తున్న తల్లిదండ్రులు విఆర్ పాఠ శాలలో తమ పిల్లలను చేర్పించడానికి పోటీ పడుతున్నారు. ఇందుకోసం ఎంఎల్ఎలు, టిడిపి నాయకులు చుట్టు తిరుగుతున్నారు,. నగరంలోని సచివాయాల్లో ధరఖాస్తు చేస్తున్నా అడ్మిషన్లు కల్పిస్తామనిచెబుతున్నారు. ఈ ఏడాది సుమారు వెయ్యి మందికి అడ్మిషన్లు ఇవ్వనున్నారు. ఈ పాఠశాల జిల్లాలో ఆదర్శంగా నిలవనుంది. కార్పోరేట్ , ప్రవేటు పాఠశాలను చాలెంజ్ చేస్తుంది. డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆహ్లాదకమైన వాతావరణ, ప్లే గౌండ్స్, ఆధునాదత వసతులు , శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు ఇక్కడ ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఈ పాఠశాలలను ఎలా ముందుకు తీసుకెళుతారో చూడాలి...

అడ్మిషన్లు ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తాం : నారాయణ

గొప్ప చరిత్ర ఉన్న విఆర్ స్కూల్ ని వైఎస్సార్సీపీ హయాంలో మూత పడేసిందని.. తమ ప్రభుత్వంలో వీఆర్ హైస్కూల్లో నర్సరీ నుంచి 9వ తరగతి వరకు ప్రారంభించామని, వచ్చే ఏడాది ఇంటర్మీడియట్ వరకు నిరుపేద బిడ్డలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించబోతున్నట్లు నారాయణ తెలిపారు. ప్రతి రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్... రవాణా సౌకర్యాలతో పూర్తి ఉచితంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన అందుతుందన్నారు. అన్ని రకాల క్రీడా పరికరాలతో క్రీడా మైదానం ఏర్పాటు చేసామని తెలిపారు. వి ఆర్ పాఠశాలను తిరిగి ప్రారంభించి ఎన్నికల సమయంలో నెల్లూరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెటుకున్నానని మంత్రి తెలిపారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు కల్పిస్తున్నామన్నారు. . ఈనెల 23న లాంఛనంగా వి ఆర్ పాఠశాల ప్రారంభోత్సవం జరుగుతుందని వెల్లడించారు. నెల్లూరు నగరంలోని 54 మున్సిపల్ పాఠశాలలను దాతల సహకారంతో ఇదే తరహాగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తో పాటు కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్.. టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,44 డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు,క్లస్టర్ ఇంచార్జి పుట్ట అజయ్,45 డివిజన్ అధ్యక్షుడు సుజన్.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

వైద్య విద్య ప్రయివేటీకరణ సరికాదు

ప్రజారోగ్య నిపుణులు డాక్టర్ వి.విరించి

ప్రజాశక్తి-నెల్లూరు : ఇప్పటికే వైద్య రంగంలో అసమానతలు తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరించి వైద్య విద్యను ప్రయివేటుకు అప్పగిస్తామని నిస్సిగ్గుగా చెప్పడం దారుణమని హైదరాబాదుకు చెందిన ప్రజారోగ్య నిపుణులు డాక్టర్ వి.విరించి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో డాక్టరు రామచంద్రారెడ్డి వైద్యశాల, ప్రజారోగ్యవేదిక, జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్, ఎపి మెడికల్ సేల్స్ రెప్స్ యూనియన్,ఏపి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టరు జెట్టి శేషారెడ్డి 17వ స్మారక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వైద్య విద్య ప్రయివేటీకరణ –పర్యావసానాలు' అన్న అంశంపై డాక్టర్ వి విరించి,'భారత రాజ్యాంగం– పూర్వాపరాలు' అన్న అంశంపై మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్. శర్మ మాట్లాడారు. తొలుత డాక్టరు జెట్టి శేషారెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం "మెడికల్ కళాశాలలు – ప్రయివేటీకరణ – పర్యవసానాలు' అనే అంశంపై విరించి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన అంశాన్ని పక్కన పెడుతూ కొత్త కొత్త పథకాలు రచిస్తూ, ఇప్పుడు కొత్తగా తెస్తున్న 12 వైద్య కళాశాలలను పి పి పి పద్ధతిలో ప్రైవేటు వారికి అప్పచెబుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ మొండిగా తాను తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తే వైద్య విద్యనభ్యసించాలన్న ఎంతో మంది సామాన్యుల పిల్లలు ఆ విద్యకు దూరం అవుతారన్నారు. ప్రభుత్వం 107,108 జీవోలను తెచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సగం సీట్లను ఒక్కొక్క సీటును 12 లక్షలు, 20 లక్షలకు ప్రభుత్వమే అమ్ముకొనేందుకు మార్గం సిద్ధం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి తప్ప ప్రజలే వైద్యం కొనుక్కోవలసిన పరిస్థితి ఉండకూడదన్నారు. క్యూబా దేశంలో ప్రజారోగ్యవ్యవస్థ బాగా అమలు చేస్తున్న ప్రభుత్వ విధానాలను చూసి మన దేశ ప్రభుత్వాలు నేర్చుకోవాలని హితవు పలికారు.

మాట్లాడుతున్న డాక్టర్ వి .విరించి

ప్రజాస్వామ్యంపై ముప్పేట దాడి

మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్ శర్మ

'భారత రాజ్యాంగ పూర్వపరాలు – సవాళ్లు' అనే అంశంపై మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్ శర్మ మాట్లాడారు. భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, స్వావలంబన అనేవి ఐదు మూల స్తంభాలు అన్నారు. వాటిపై నేడు ముప్పేటదాడేలే జరుగుతున్నాయన్నారు. దేశ ప్రజాస్వామ్యంపై ఎటువంటి దాడులు జరుగుతున్నాయో ఎలక్షన్ కమిషన్, ఈడి, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వంటి రాజ్యాంగ సంస్థలను ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం వాడుకుంటున్నదో మనకు అందరికీ తెలిసిందేనన్నారు. దేశాన్ని మతం పేరుతో రెండు ముక్కలుగా చీల్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం అనే పేరుతో అసమానతలు పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలు ఉన్నాయని, మన దేశానికి ముఖ్యమైన ఆర్థిక, సాంఘిక, సైన్స్ రంగాల్లో స్వావలంబనల పై పూర్తిగా దెబ్బకొట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు .వ్యవసాయ రంగంలో ఇప్పటి వరకు మనం సాధించిన స్వావలంబనని దెబ్బతీసే విధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం చర్యలు ఉంటున్నాయంన్నారు.. ఇప్పుడున్న పరిస్థితులని మార్చాలంటే మరొక స్వాతంత్ర పోరాటం అవసరమవుతుందన్నారు. అన్ని విధాలుగా సామ్రాజ్యవాద అమెరికాకి దాని మిత్ర దేశాలకి అనేక విధాల సహాయపడే విధంగా భారతదేశ ప్రభుత్వ చర్యలు ఉంటున్నాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వరంగ ప్రవేటీకరణ, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వంటి చర్యలతో మన దేశ స్వావలంబనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయన్నారు. అనంతరం ప్రధాన వక్తలను నిర్వాహకుఉలు సన్మానించారు. సదస్సుకు పిపిసి సూపరింటెండెంట్ డాక్టరు బి.రాజేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆధునిక వైద్యం అందరికి అందుబాటులో ఉండాలన్నదే డాక్టరు జెట్టి శేషారెడ్డి జీవిత లక్ష్యమన్నారు. డాక్టరు జెట్టి శేషారెడ్డి జీవిత విశేషాలను వివరిస్తూ వైద్యుడిగానే కాకుండా బహుముఖ కార్యక్రమాలు చేపట్టిన ప్రజ్ఞాశాలి అన్నారు. జిల్లాలో ఒక ప్రజా వైద్యుడిగా గుర్తింపు పొందడమే కాకుండా నగరంలో ఐఎంఎ హాల్,రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పాటు చేయడంలో ప్రధాన భూమికను పోషించారన్నారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర నాయకులు జి.శ్రీనివాసులు, డాక్టరు ఎం.వి.రమణయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎం.వి.చలపతి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నవకోటేశ్వరరావు, మెడికల్ సేల్స్ అండ్ రెప్రజెంటెటివ్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.మధు, పిపిసి మహిళా డాక్టరు ఉషారాణి, ఏపి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నరమాల సతీష్‌కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంవి.ఎస్ శర్మ

రొట్టెల పండుగ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రసిద్ధ బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగకు ఘనమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జులై 6 నుండి ప్రారంభమయ్యే రొట్టెల పండుగ ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్, ఎస్పి. జి. కష్ణ కాంత్, ఇతర అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత బారాషాహీద్ దర్గా అభివద్ధికి మంత్రి నారాయణ సహకా రంతో ముఖ్యమంత్రి ఐదు కోట్ల నిధులు మంజూరు చేశారని ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ నిధులతో విశాల ప్రార్ధనా మందిరాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నేతత్వంలో ప్రార్ధనా మందిర డ్రాయింగ్ పూర్తి చేయడం జరిగిందని, నుడా ఆధ్వర్యంలో నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్, నుడా అధికారులు పాల్గొన్నారు.

ఆటో స్టాండ్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక మూలపేట గేట్ సెంటర్ నందు నూతనంగా సిఐటియు ఆటో స్టాండ్ ఏర్పాటు చేశారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 40 మంది ఆటో కార్మికులు సిఐటియు యూనియన్‌లో సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆటో స్టాండ్ ను సిఐటియు రూరల్ కార్యదర్శి కే. పెంచల నరసయ్య, ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం. సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, రూరల్ కార్యదర్శి పెంచల నరసయ్య మాట్లాడుతూ సిఐటియులో 40 మంది ఆటో కార్మికులు చేరి, నూతనంగా స్టాండ్ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. యూనియన్ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి, పోరాటాల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. సురేష్ మాట్లాడుతూ జులై 1వ తేదీ బుచ్చిరెడ్డిపాలెం లో ఆటో కార్మిక సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ఈ ప్రాంతంలోని ఆటో కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఆటో కార్మిక సంఘం రూరల్ నాల్గవ మహాసభలు ఎం. వి. ఎస్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఐటియు నాయకులు ఈ. ఎస్. బాబు, జయప్రకాష్, శ్రీనివాసులు, రాజా, శంషాద్, షబ్బీర్, ఆటో కార్మికులు 40 మంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మూలాపేట గేట్ సెంటర్‌లో నూతన ఆటో స్టాండ్ ఏర్పాటు అనంతరం 9 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి గౌరవాధ్యక్షులుగా అమీర్ భాష, అధ్యక్షులుగా ప్రసాద్, కార్యదర్శిగా సునీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలం వెంకన్నపాళెంలోని శ్రీబాలా త్రిపుర సుందరి నీలకంఠేశ్వర ఆలయంలో గ త ఏడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ఆది వారంతో ముగిశాయి. దేవస్థానం వంశపారం పర్య ధర్మ కర్త మూలంరెడ్డి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి.వేడుకల్లో కాకాని నరహరి రె డ్డి సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దువ్వూరు గంగాధర్ రెడ్డి, రవి నాయుడు , రావూరు సుధీర్ రెడ్డి, ప్రజలు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఈకేవైసీ చేయించుకున్న రైతులు మాత్రమే అన్నదాత సుఖీభవ పథ కానికి అర్హులని మండల వ్యవసా యాధి కారి వివి శిరీష రాణి స్పష్టం చేశారు. ఈకేవైసిపై రైతుల కు అవ గాహన కల్పించేందుకు ఎంఏఓ ఆదివారం తోట పల్లిగూడూరు మండలంలో పర్యటించారు. శిరీష రాణి ఇస్కపాలెం గ్రామంలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం 2025 -26 ద్వారా లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

'నారాయణ' పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :మంత్రి పి. నారాయణ పుట్టినరోజు వేడుకలు ఆదివారం నగర వ్యాపితంగా ఘనంగా నిర్వహించారు. కొన్ని చోట్ల మంత్రి నారాయణ హజరైయ్యారు. ఆదివారం నగరంలోని నవాబ్ పేట, వెంకటేశ్వరపురంలలోని పునరుద్ధరించిన ఎఫ్ సి ఐ, అబ్దుల్ కలాం పార్కులను పునః ప్రారంభించారు. కమిషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ నెంబర్ జమీర్, 54 క్లస్టర్ ఇంచార్జ్ జహీర్, 54 డివిజన్ కార్పొరేటర్ షఫియా భేగం ,53 డివిజన్ కార్పొరేటర్ సుజాత ,ముజీర్ ,జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజి,పాకాల పెంచలయ్య,బాబురావు, నాగేశ్వరరావు,సురేష్ మంగమ్మ పాల్గొన్నారు.

'శక్తి' ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : అధునాతన వైద్య పరికరాలతో శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కనిగిరి ఎంఎల్ఎ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రశాంతి థియేటర్ సమీపంలో డాక్టర్ సునీల్ హార్ట్ కేర్ సెంటర్‌లో ఆదివారం అట్టహాసంగా ఎంఎల్ఎ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతులమీదుగా శక్తి చిన్నపిల్లల అధునాతన వైద్యశాల ప్రారంభించారు. ఉగ్ర మాట్లాడుతూ పెద్ద నగరాలలో ఉండే ఎన్ ఐ సి యూ, పి ఐ సి యూ, అధునాతన వైద్య పరికరాలు కందుకూరు శక్తి వైద్యశాలలో ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.వి అశోక్ చౌదరి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో ఉండే చిన్న పిల్లలకు ఒక మంచి వరం అని అన్నారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ ,డాక్టర్ కే వి అశోక్ చౌదరి మాట్లా డారు. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు.. డాక్టర్ కే అనిల్, డాక్టర్ గుండవరపు వెంకటేషే, డాక్టర్ పేరయ్య దంపతులు, సూర్య బార్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసాద్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, న్యాయవాది వలేటి శ్రీధర్ నాయుడు,మాదాల మాల్యాద్రి, చిలకపాటి మధు, ఆదిత్య శ్రీను, రాంబాబు, కోట సురేంద్ర, గుర్రం అల్లూరయ్య ఉన్నారు.

కనగిరి ఎంఎల్ఎ ఉగ్రకు స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ కందుకూరులో జరిగే పొగాకు రైతుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం కందుకూరు సుందరయ్య భవన్‌లో సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ రైతాంగం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి లక్షలు ఖర్చుపెట్టి పొగాకు పంట వేయగా ఈ సంవత్సరం ధరలు రైతును నిరాశ పరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసమే పాటు పడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తూ ఆచరణలో ఐటీసీ లాంటి గుత్తా సంస్థలకు ఊడిగం చేస్తూ రైతులను నట్టేట ముంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ280, కనిష్ట ధర రూ180 వేస్తుంటే రైతులు ఎట్లా బతకాలని, పెట్టుబడుల కోసం అధిక వడ్డీలకి అప్పులు తెచ్చి, అప్పులు కట్టలేక వాళ్ళ ఒత్తిడికి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈనెల17వ తేదీ కందుకూరులోని 27వ వేలం కేంద్ర వద్ద పామూరు రోడ్డు దగ్గరలో జరిగే నియోజకవర్గ సదస్సుకు కందుకూరు ,లింగసముద్రం, ఒలేటివారిపాలెం, పొన్నలూరు మండలాల నుండి అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని రైతు సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మాదాల రమణయ్య పిలుపునిచ్చారు.డివిజన్ నాయకులు గంటెనపల్లి వెంకటేశ్వర్లు, షేక్ అహ్మద్ గౌస్, గొర్రె ముచ్చు వరబ్రహ్మకుమార్ ,దాసరి మాలకొండ రాయుడు పాల్గొన్నారు.

రాజకీయాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు :రాజకీయాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకోవాలని మాజీ శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం తెలిపారు.ఆదివారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒక్క రోజు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులు వేదాయపాళెం ప్రాంతంలోని ఎం.వి.ఎస్ కళ్యాణ మండపం లో నిర్వహించారు. శిక్షణ క్లాసులకు ప్రిన్సిపల్ గా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్ష వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ఆర్థికంగా తీవ్రంగా వెనుకబాటుకి గురై ఉన్నారని ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వక్ఫ్ భూములు ఉన్న అవి పూర్తి స్థాయిలో ముస్లింలకు ఉపయోగ పడటం లేదన్నారు. ఒక వైపు నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని దానికి తగ్గట్టుగా ముస్లిం ఉన్నత ఉద్యోగాలు చేసే వారు కేవలం 100లో 4లోపే నన్నారు. ఈ సమస్య లన్ని అర్థం చేసుకోవాలంటే ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ కూడా రాజకీయ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు పి. యజాన్, రూరల్ అధ్యక్షులు షేక్ నజీర్ భాష, రూరల్ ఆవాజ్ మహమ్మద్ అజీజ్, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కె. పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక 17వ డివిజన్ కార్యాలయంలో మహాకవి శ్రీ శ్రీ 42వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా మహాకవి శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు చేసిన వాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమల జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు. యువతీ యువకులకు ఉత్తేజాన్ని పరిచే ఆయన కవితలు చిరస్మరణీయం అన్నారు ఈ కార్య క్రమంలో గండవరం శేషయ్య ఎట్లా సూర్యనారాయణ పాటలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం : వైసిపి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : ఎన్నికలకు ముందు కూటమి నేతలు చెప్పిన సూపర్ సిక్స్ వంటి హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి మేరీగా మురళి తో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి' జగన్ అంటే నమ్మకం .. చంద్రబాబు అంటే మోసం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అబద్ధపు హామీల అమలు కోరుతూ ప్రశ్నించేందుకే వైసిపి నేతలను టార్గెట్ చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకం పేరుతో ఈ రాష్ట్రంలో ఐదు కోట్ల ఆంధ్రులను మోసం చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. .కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మోయల్ల గౌరీ, మాజీ ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మరియు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు అశ్రీత్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు దాసరి భాస్కర్ గౌడ్ ఉన్నారు.



డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ నెలలో కళాశాల నిర్వహించిన రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కె. శ్రీనివాసులు ఆదివారం విడుదల చేశారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల్ని ప్రిన్సిపాల్ అభినందించారు. అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్, డాక్టర్ జె. హనుమంతరావు, డాక్టర్ పి. రాజగోపాల్ , టి. హరీష్ బాబు ఉన్నారు.

షోయబ్‌కు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : నిరుపేద కుటుంబంలో పుట్టినా నిజాయతిని నిరూపించుకున్న షోయబ్‌ను ఆదివారం పట్టణ ముస్లిములు కందుకూరు రైతు బజార్ ఎదురుగా రూ. 7 లక్షలవిలువ గలిగిన బంగారు నగలు దొరికాయి. ఆ నగలను పోలీస్ లకు అప్పగించి పోగొట్టుకొన్న వారికీ చేర్చిన షోయబ్ , వారి కుటుంబ సభ్యులను ముస్లిం సంఘం నాయకులు అభినందించారు. స్థానిక అంకమ్మ దేవాలయం దగ్గర" యూనిటీ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ క్రెడిట్ అండ్ థ్రిఫ్ట్ సొసైటీ లిమిటెడ్ కందుకూరు కార్యాలయంలో "యూనిటీ ఫోరమ్ ఫర్ డెవలప్మెంట్ తరపున షేక్ షోయబ్ కు సత్కారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మౌల్వి నసీర్ మాట్లాడుతూ షోయబ్ చదువులకు అవసరమైన సహకారం కుల మతాలకు అతీతంగా అందించి నిజాయితీని ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సోషల్ వర్కర్ షైన్ ఫౌండేషన్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీమ్ తదితరులు మాట్లాడారు. "యూనిటీ ఫోరమ్ ఫర్ డెవలప్మెంట్" వారు స్టూడెంట్ మొబైల్స్ యజమాని షేక్ సలాంసౌజన్యం తో రూ. 10 వేలు నగదు అందజేసి సత్కరించారు.

స్వీపింగ్ మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : నాలుగున్నర కోటి విలువైన ఐదు స్వీపింగ్ మిషన్లను కోటమిట్ట లో మంత్రి నారాయణ, నగర కమిషనర్ నందన్ తో కలిసి ప్రారంభించారు. దీంతో కార్పొరేషన్ లో స్వీపింగ్ మిషన్ల సంఖ్య 22 కు చేరింది. ప్రధాన వీధుల్లో మ్యానువల్ స్లీపింగ్ స్వస్తి పలుకుతూ.. రోడ్ల పరిశుభ్రత ధ్యేయంగా నెల్లూరు కార్పొరేషన్ పనిచేయబోతోందని అవసరాన్ని బట్టి విడతలవారీగా స్లీపింగ్ మిషన్ల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, 42%ಡ%43 క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ షరీఫ్, 42 డివిజన్ కోఆర్డినేటర్ మైనుద్దీన్, 42 డివిజన్ మైనార్టీ నాయకులు జాఫర్ ,కాలేశా, ఖలీల్. 43 డివిజన్ మహిళా క్లస్టర్ ఇంచార్జ్ గౌసినిస జమీర్ పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మహిళలు బాల బాలికల సంరక్షణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ (ఏ.హెచ్.టీ.యు) ఏఎస్ఐ వై. శ్రీహరి వెల్లడించారు. ఆది వారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు కాలువ కట్ట ఎస్టీ కాలనిలో నెల్లూరు జిల్లా ఎస్పీ బి.కష్ణ కాంత్, ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేష న్ డి.ఎస్.పి కె. సిహెచ్. రామారావు, సిఐ కష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాన వ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల దుర్వి నియోగం, శక్తి యాప్ పై అవగాహన కల్పించ్చఆరు. ఆయన బాల్యవివాహాలకు వ్యతిరేకంగా కాలనీవాసులచే ప్రతి జ్ఞ చేయించారు. ఏ.హెచ్. టీ. యు ఏఎస్ఐ డి. సతీష్, సిబ్బంది టీవీఎస్ రాంబాబు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

నీట్ ఫలితాల్లో భానుశ్రీ ప్రతిభ

ప్రజాశక్తి-సంగం

సంగంలో చేనేత కుటుంబానికి చెందిన బత్తాల భానుశ్రీ సులోచన అనే విద్యార్థి 14వ తేదీ విడుదలైన నీట్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచింది. ఆల్ ఇండియాలో 15369 ర్యాంకు సాధించి సత్తా చాటింది. విద్యార్థి తల్లిదండ్రులు బత్తాల మోహనరావు, సులోచన కుమార్తెను అభినందించారు. అదేవిధంగా స్థానిక టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, చేనేత కార్మికులు, స్థానికులు విద్యార్థిని అభినందించి సన్మానించారు. తన తండ్రి ప్రోత్సాహంతోనే తాను ఈ ర్యాంకు సాధించానని విద్యార్థి భానుశ్రీ సులోచన తెలిపారు. తండ్రిని గౌరవించిన వారు ఎప్పైనా సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. సంగంకు చెందిన భానుశ్రీ సులోచన మంచి ర్యాంకు సాధించడం సంగం గ్రామానికి ఒక గొప్ప గర్వకారణం అని టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి అన్నారు.

కావలి రెడ్‌క్రాస్ బృందాన్ని అభినందిస్తున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

రెడ్‌క్రాస్ బృందానికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి

కావలి రెడ్‌క్రాస్ బృందాన్ని శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందించారు. శనివారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రదానం కార్యక్రమంలో కావలికి రెడ్‌క్రాస్‌కు 5అవార్డులు సాధించడంపై ఎంఎల్ఎ హర్షం వ్యక్తం చేశారు. కావలి పట్టణంలో రెడ్‌క్రాస్ చేపట్టుతోంది సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఒకేరోజు అత్యధిక రక్తదాతలతో శిబిరం నిర్వహించి ప్రథమ స్థానం సాధించిన టీం సేవియర్స్ అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాశ్, కె.హరినారద రెడ్డి, ఏ మధుసూదనరావు, మద్దుల నరసింహారావు, బియస్ ప్రసాద్, ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ రాజకుమార్ చౌదరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లి నాగేశ్వరరావు

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-కావలి

పట్టణాల్లో, గ్రామ పంచాయతీ నుండి, పార్లమెంట్ వరకు ఉన్న అన్ని ప్రజాసభల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయ ఆవరణంలో వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో వికలాంగుల ఆత్మగౌరవ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వికలాంగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ సమస్యపై కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యాన్ని తమిళ నాడు లో స్టాలిన్ ప్రభుత్వం కల్పించిందని, ఏ.పి.లో కూడా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగులకు ప్రభుత్వ బ్యాక్‌లాగ్ పోస్టుల్లో స్థానం కల్పించాలని కోరారు. వికలాంగులకు జీవనోపాధికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు రుణాలివ్వాలని కోరారు. వికలాంగులకు ఇళ్ల స్థలాలిచ్చి, అందులో పక్కా ఇళ్లు కట్టించాలని కోరారు. వికలాంగులకు రూ. 20లక్షలు నూతన ప్రమాద బీమా పాలసీని ప్రవేశపెట్టాలని కొల్లి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు తాము రాష్ట్రవ్యాప్తంగా ఇలా సదస్సులు నడుపుతున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో వి హెచ్ పి వి నాయకులు మహబూబ్ బాషా, కోదారు సోమయ్య, బొల్లా వేణు, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సమస్యను పరిష్కరించండి సారూ..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని మిక్స్‌డ్ కాలనీలో నిత్యం విద్యుత్ సమస్యతో అల్లాడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. కాలనీలో ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పుడు లాగిన విద్యుత్ తీగలు నేడు తుప్పు పట్టి అధిక ఒత్తిడ్ వచ్చినా పెద్దపెద్ద గాలులు వీచినా తెగిపోతున్నాయని తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కాలనీలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న స్తంభాలపై కాలిపోయిన తీగలకు అతుకులు వేయడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధిక ఒత్తిడ్ వచ్చినప్పుడు ట్రాన్స్‌ఫార్ ట్రిప్ అయ్యి విద్యుత్ సమస్య తలెత్తుతుంది. అలాగే విద్యుత్ వైర్లు అతుకులు వేయడంతో ఇళ్ల పైనా, గోడలను తాకుతుండడంతో ఆదమరచి చేతులపై కెత్తినా వైర్లు తగిలి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ప్రతి రోజూ ఏదో ఒకచోట ఒక వైర్లు తెగిపోవడం వలన కాలనీ కి కరెంటు నిలిచిపోతుంది. విద్యుత్ సమస్య ఏ సమయంలో వచ్చినా లైన్‌మెన్‌కు కాలనీ వాసులు ఫోన్ చేయగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేవారన్నారు. కరెంటు తీగలు మార్చండి అని విద్యుత్ ఏఈకి కాలనీ వాసులు పలుమార్లు విన్నవించుకోలేదని వాపోయారు. ఇటీవల తీగ తెగి కింద పడడంతో అసమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. నివాస గృహాలు పెరగడం వల్ల అధిక లోడుకావడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవుతూ కరెంట్ పోతుంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కాలనీలో కరెంట్ లైన్లను పరిశీలించి పాత తీగలు స్థానంలో కొత్త తీగలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

ప్రజాశక్తి-విడవలూరు/కోవూరు

పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆదివారం 39మందికి రూ.34లక్షల విలువచేసే సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. అందులో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిధిలో 7 చెక్కుల ద్వారా రూ.12 లక్షల 8 వేలు, అలాగే కోవూరు నియోజకవర్గ పరిధిలో 32 మందికి రూ.21 లక్షల 81 వేలు అందజేశారు. ఇప్పటివరకు ఎంపి, ఎంఎల్ఎ పరిధిలో 230 మందికి రూ.3 కోట్ల 24 లక్షలు సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ పెద్ద మొత్తంలో పేద ప్రజల వైద్యం కోసం నిధులు అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు కల్పిస్తూ.. వారికి అండగా నిలుస్తోందన్నారు. సిఎంఆర్ఎఫ్‌కు నమోదు చేసుకున్న వెంటనే నిధులు అందజేస్తుందని తెలిపారు. వరకు 12 విడతల్లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. ఈ నిధుల వల్ల వేలాదిమంది ప్రాణాలు కాపాడగలుగుతున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వంశీరెడ్డి, ఇందుకూరుపేట మండల మాజీ అధ్యక్షులు వీరేంద్రనాయుడు, కొడవలూరు మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు, విడవలూరు మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, కోవూరు మండల అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, బుచ్చి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బుచ్చి రూరల్ మండలాధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, కూటమి నాయకులు, తదితరులున్నారు.


సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

చింతం శేషారెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి-కావలి

మండలంలోని గౌరవరం గ్రామంలో ఆదివారం చింతం శేషారెడ్డి 46వ వర్ధంతిని రైతు సంఘం వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి మాట్లాడుతూ 1979 జూన్ 15వ తేదీన రైతాంగ సమస్యలు పరిష్కారం కావాలని జిల్లా వ్యాప్తంగా బంద్ జరిగిన సందర్భంలో కావలి ఆర్‌డిఒ ఆఫీస్ వద్ద జరిగిన పోలీస్ కాల్పుల్లో శేషారెడ్డి అమరులైనారని ఇప్పటికీ రైతాంగ సమస్యలు పరిష్కారం కాలేదని వాటి పరిష్కారం కోసం మరింత పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా చింతం శేషారెడ్డి విగ్రహానికి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ రైతు సంఘం కావలి డివిజన్ నాయకులు గడ్డం మాల్యాద్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి అందరూ చింతం శేషారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తూ రైతులు వ్యవసాయ కార్మికులు గ్రామీణ ప్రజల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం చింతం శేషారెడ్డికి సరైన నివ్వాలని వారు కొనియాడారు. కార్యక్రమంలో గడ్డం మాల్యాద్రి కే.జాన్, ఉప్పాల యానాదయ్య, చింతం శేషారెడ్డి కుమారుడు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చింతం శేషారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎంఎల్ఎకు కేక్ తినిపిస్తున్న డాక్టర్ ప్రభాకర్‌నాయుడు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు 88వ జన్మదిన వేడుకలు ఆదివారం కావలి పట్టణం డాక్టర్ ప్రభాకర్ వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎంఎల్ఎకు డాక్టర్ ప్రభాకర్ నాయుడు, హాస్పిటల్ సిబ్బంది, వార్డు నాయకులు ఘన స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రభాకర్ నాయుడును ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రభాకర్ నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎంతోమంది పేద వాళ్లకు ఉచిత వైద్యం అందించిన మహానుభావుడు అని, డాక్టర్ వృత్తిలో రాజకీయాల్లో మంచిపేరు తెచ్చుకున్న ప్రభాకర్ నాయుడుకు కావలి నియోజక వర్గం ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నాపరిష్కరిస్తానని, కావలిని కాపు కాస్తానని తెలిపారు. డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకల్లో కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. తన జీవితంలో ఎంతోమంది నాయకులను చూశారని కావ్య క్రిష్ణారెడ్డి లాంటి నిజాయితీ గల రాజకీయ నాయకున్ని చూడలేదని కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కావ్య క్రిష్ణారెడ్డితోనే సాధ్యమని ఇలాంటి నాయకుడు దొరకటం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. గెలిచిన సంవత్సరం రోజుల్లోనే కావలి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేసి చూపించాడు. డైనమిక్ లీడర్ కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి ఎప్పుడు తాము అండగా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, ఎగురి చంద్రశేఖర్, మన్నవ రవిచంద్ర, గొట్టిపాటి మనోరమ, ఎస్.కె. మస్తాన్, అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, మోడరన్ నరసింహారావు, పట్టణం లోని డాక్టర్లు డి. రవికుమార్, కె.సరళాదేవి, ప్రవీణ్ కుమార్, వి.వి సుబ్బారావు, వంటేరు దశరద రామయ్య, సి.విజయభాస్కరరావు, సుబ్బారెడ్డి, సుధీర్, పట్టణ ప్రముఖులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో డి.ఆర్. పేరుపై 60మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కావలి ఆర్‌డిఒ సన్నీవంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను, అవ్వతాతలను, పెద్దలను ప్రేమగా, గౌరవంగా చూసుకోవాలన్నారు. విశ్వోదయ జవహర్ భారతివారు మంచి విద్యతో పాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపుతున్న రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డిని అభినందించారు. నిరుపేద వృద్ధులను ఆదుకోవడం బహు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, నర్సింగ్ కాలేజి అధ్యాపకురాలు శ్రీదివ్య, రమణయ్య, రంగ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరుకులు అందజేస్తున్న ఆర్‌డిఒ

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

హైకోర్టు ఆదేశాల మేరకు ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి సీనియర్ సిటిజన్స్‌కు, వృద్ధులకు వున్న చట్టాలు - పరిరక్షణ అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి మాట్లాడుతూ ఎవరైన తమ పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన తర్వాత తమ పిల్లలు సక్రమంగా తల్లిదండ్రులను చూడకుండా నిర్లక్ష్యం చేస్తే సీనియర్ సిటిజన్స్ ఆఫ్ ప్రొడక్షన్ యాక్ట్ ప్రకారం స్థానిక రెవెన్యూ మరియు లోక్ అదాలత్ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చునని, అక్కడకు హాజరైన వృద్ధులకు తెలిపారు. అలాగే లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని కూడా సీనియర్ సివిల్ జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జి.విక్రం సిన్హా, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్ అదాలత్ మెంబరు యం. మాల కొండారెడ్డి, న్యాయ వాది వి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జీ గీతావాణి

వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-కొండాపురం : వ్యక్తిపై దాడి చేసిన ఘటన ఆదివారం మండలంలోని కుమ్మి పంచాయతీలో చోటుచేసుకుంది. బాధితుడు మన్నం వెంకటసుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు.. తాను తనతో పాటు దాంతోపాటు చిన్న బోయిన మహేంద్ర చాంద్‌బాషా, హజరత్, నజీర్ అనే వ్యక్తులను బ్రహ్మంగారిమఠం దగ్గర మాట్లాడు కుంటుండగా ఎస్‌కె కాజామస్తాన్ అనే వ్యక్తి మద్యం సేవించి అక్కడికి వచ్చి బూతులు తిడుతున్నాడని తెలిపారు. ఎందుకు బూతులు తిడుతున్నావ్ ఎక్కడి నుంచి వెళ్ళు అనడంతో వెనకవపు కర్రతో తమపై దాడి చేశాడని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న వ్యక్తులు అనవసరంగా గొడవకి ఎందుకు వస్తావు అని భావించడంతో అక్కడి నుండి వెళ్ళిపోయి తమ ఇంటికి వెళ్లిన తరువాత తమ బైకులు తానే తగులు పెట్టుకొని ఆ నిందను తమ పైకి మోపేందుకు ప్రయత్నించాడని తెలిపారు. ఈ మేరకు తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలుసుకొని తిరిగి తమపైన కేసులు పెట్టేందుకు వెళ్లి ఫిర్యాదు చేశాడన్నారు. పోలీసులను అధికారులు విచారించి తమపై దాడి చేసి గాయ పరిచిన నిందితుడిని శిక్షించాలని బాధితులు కోరారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సంగం

మండలం దువ్వూరు గ్రామంలోని శ్రీ గంగా పార్వతి సమేత కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శేష వాహనంపై స్వామి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.శేష వాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కొలుఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా సాగింది. గ్రామోత్సవం ముందు ఏర్పాటు చేసిన కోలాటం భజన భక్తులను ఆకట్టుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి.. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి బలిజసంఘం వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

ప్రత్యేక అలంకరణలో అంకమ్మ తల్లి

ప్రజాశక్తి-విడవలూరు

విడవ లూరు గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన అత్యంత వైభవంగా అర్చకులు కొర్నగిరి చే నిర్వహించారు. రాత్రి పూల అలంకరణ, పలక సేవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వాటర్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట పంచాయతీ పరిధిలోని మజారా గ్రామమైన గండువారిపల్లి శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ సుజల స్రవంతి అనే పథకంతో కేవలం రూ.5లకే కార్డు ద్వారా నీటిని ఎఎస్‌పేటలో, మండల పరిధిలోని అనేక గ్రామాలలో నీటిని ట్యాంకుల ద్వారా, ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన, మినీ వాటర్ ప్లాంట్లకు సప్లై చేసి, ఆయా గ్రామాల ప్రజలకు కేవలం ఐదు రూపాయలకి నీటిని అందించే వారిని, కొద్దికాలం తర్వాత అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, కాంట్రాక్టర్లు సకాలంలో కరెంటు బకాయిలు చెల్లించలేదని, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో, ఆ ప్లాంట్లు నిరుపయోగంగా మారిపోయాయని, ఇకనైనా ఈ విషయాన్ని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ఉన్నతాధికారులు, మండల అధికారులు గుర్తించి, ప్లాంట్లను వినియోగంలోకి ఇచ్చి ,ఐదు రూపాయలకే నీళ్లు అందించాలని, ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కొత్త కొత్తగా పల్లె ప్రాంతాల్లో, మండల పరిధిలో, కొంతమంది వ్యక్తులు ప్లాంట్లు నిర్మించుకొని, ఒక్కొక్క క్యాను రూ.15 వసూలు చేస్తూ, పేదవారి నడ్డి విరుస్తున్నారని కావున ఈ విషయాన్ని, సమస్యను త్వరితగత్న పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దిలియాజ్, సలాం, ఎస్‌డి అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, గ్రామస్తులు, వార్డ్‌మెంబర్లు, పేదలు కోరుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎఎస్‌పేట క్రాస్ రోడ్డు ఆర్చ్ వద్ద నెల్లూరు - ముంబాయి జాతీయ రహదారిపై టివిఎస్ ఎక్సెల్ వాహనం కారును ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. నెల్లూరు పాళెం నుండి వెంకట్రావుపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన పెంచలయ్య, యాకసిరి శ్రీనివాసులు అనే వ్యక్తులు టివిఎస్ ఎక్సెల్ వాహనంపై వెళ్తున్నారు. నెల్లూరు నుండి ఎఎస్ పేటకు వెళ్తున్న కారు ఎఎస్‌పేట క్రాస్ రోడ్డు నుంచి లోపలకు వెళ్తున్న సమయంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో టివిఎస్ ఎక్సెల్ వాహనంలో ప్రయాణిస్తున్న పెంచలయ్య, యాకసిరి శ్రీనివాసులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఆత్మకూరు ఎస్ఐ జిలానీ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. జిల్లా వైద్యశాలలో వారు చికిత్స పొందుతున్నారు. ఇద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. శ్రీనివాసులు ఆరోగ్యం విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎఎస్‌పేట క్రాస్‌రోడ్డు ప్రమాదం జరిగిన దృశ్యం

ఎఎస్‌పేట క్రాస్‌రోడ్డు వద్ద భయాందోళన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఎఎస్‌పేట క్రాస్ రోడ్డు దాటి వివిధ పనుల నిమిత్తం ఆత్మకూరు ఆత్మకూరు వైపు ఇటు నెల్లూరుకు ఆ రోడ్డున వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని, ఆ మండల ప్రజలు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఎఎస్‌పేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, గ్రామస్తులు మాట్లాడుతూ ఎఎస్‌పేట క్రాస్ రోడ్డు దగ్గర వున్న హైవే రోడ్డు పై రెడ్ ఇండికెటర్స్ ఏర్పాటు చేయించి, వైట్ పెయింట్‌తో స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు డివిజన్ అధికారి బి.పావనికి ఇటీవల ఎఎస్‌పేటలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ డే సందర్భంగా అర్జీని సమర్పించామని, మళ్లీ ఈ యాక్సిడెంట్ అనంతరం కూడా సంబంధిత అధికారుల ద్వారా సమస్యను పరిష్కరింప చేయాలని కోరడం జరిగిందని, తద్వారా హైవేపై వచ్చే వాహనాల వేగం కొంచెం కొంత తగ్గుతుంది కనుక ప్రమాద తీవ్రత తగ్గే అవకాశం ఉంటుందని తెలియజేశారు.

జాతరలో పాల్గొన్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం పెద్దపట్టపుపాలెం గ్రామంలో శ్రీ పెద్ద పార్వతమ్మ తల్లి జాతర, సీతారాముల స్వామి వారి గ్రామ తిరునాళ్ళ కార్యక్రమంలో శనివారం రాత్రి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పార్వతమ్మ, రాముల వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి, అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపట్టపు పాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని రెండు సంవత్సరాల్లో గ్రామంలో అన్నీ వీధుల్లో సీసీ రోడ్లు వేయిస్తానని తెలిపారు. కరెంట్ సమస్య తలెత్తకుండా నూతన విద్యుత్ స్థంబాలు, నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని, కావలిని కాపు కాస్తానని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-సంగం

సంగంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం బస్తాలు, వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్‌లకు రాబడిన సమాచారం మేరకు సంగం జాతీయ రహదారిపై వాహనాన్ని పోలీసులు వెంబడించి సంగం బుచ్చి టోల్ ప్లాజా మధ్యలో రేషన్ బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.సుమారు రెండున్నర టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేశారు.నాగుల వెల్లటూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లు కి తరలిస్తున్నట్లు సమాచారం. దీనిపై పూర్తి విచారణ చేపట్టి దోషులను గుర్తిస్తామని పోలీసులు తెలిపారు..

డాక్టర్ ప్రభాకర్ నాయుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ ప్రభాకర్ నాయుడు హాస్పిటల్‌లో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా ఆధ్వర్యంలో ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. ప్రభాకర్‌నాయుడు 88వ జన్మదినం సంధర్భంగా ఆదివారం వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు డాక్టర్‌ని కలుసుకొని, దుశ్శాలువా, పూల బొకేతో ఘనంగా సత్కరించి, హార్థిక జన్మదిన శుభాకాంక్షలు శుభాభినందనలు తెలియజేశారు. వక్తలు ప్రశంగిస్తూ డాక్టర్ నాయుడు ఉద్యోగరీత్యా ప్రభుత్వ వైద్యులుగా 1980వ సంవత్సరంలో కావలి ఏరియా హాస్పిటల్‌లో ఉద్యోగబాధ్యతలు స్వీకరించి, తదుపరి ప్రత్యేక్ష రాజకీయాల్లో ప్రవేశించి, మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, స్వంత వైద్యశాలను ఏర్పాటు చేసుకొని, ఎన్నో సేవలు అందించారని, పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజలకు, కార్పొరేట్ వైద్యం అందాలనే మంచి ఉద్దేశంతో ఇప్పటి వరకు 134 ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, వివిధ విభాగాల్లో నిర్వహించి, ఉచితంగా, అన్ని వసతులు ఏర్పాటు చేసి, ఎంతో సహాయ, సహకారములు అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఇప్పటి వరకు అన్ని రకాల వైద్య సేవలతో పాటు, వారి సర్వీస్‌లో ఒక లక్షపై చిలుకు ఆపరేషన్స్ శస్త్ర చికిత్సలు నిర్వహించినారన్నారు. డాక్టర్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్. బాషా, వాయిస్ ఆఫ్ ముస్లీమ్ మైనారిటీ మొఘల్ సలీంబేగ్, మీకోసం దిలీప్ కుమార్, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎం.వి.ఎన్. ప్రసాద్ రావు, టైం టు హెల్ప్, రమేష్, హ్యాపీ సేవా సంస్థ ఘని బాషా, జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, ప్రియదర్శిని మహిళా మండలి ఖాదర్ బి, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ అలీం,ఆకుల రమణయ్య, లోక్‌సత్తా మాలకొండారెడ్డి, ఆపద్బాంధవ మధుసూదన్ రావు, గుడ్ మెన్ బ్రహ్మయ్య, అజిత్ బాబు, ఘంటసాల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.